# బి.ఏ., బి.కాం., బి.యస్‌సి. డిగ్రీ మొదటి సంవత్సరం
# ద్వితీయ భాష - జనరల్ తెలుగు -పాఠ్యప్రణాళిక 2008 - 09 నుండి అమలులోకి వస్తుంది

## పేపర్ - 1

### ప్రాచీన కవిత్వం

1. నన్నయ - గంగాశంతనుల కథ

   ఆంధ్ర మహాభారతం - ఆదిపర్వం - నాల్గవ ఆశ్వాసం ( 120-165) " నరవరుడగు శంతనునకు " నుండి " దివ్యభూషణాలంకృత" వరకు

2. తిక్కన - మూషిక మార్జాల వృత్తాంతం

   ఆంధ్రమహాభారతం - శాంతిపర్వం - మూడవ ఆశ్వాసం (202 - 242) అడవిలో నొకమఱ్ఱి --------- నుండి సౌఖ్యము బొందెన్.

3. అల్లసానిపెద్దన - హంసీచక్రవాక సంవాదం

   మనుచరిత్రము - ఆరవ ఆశ్వాసం ( 62 - 88)

   " గంగాతరంగిణి" నుండి " జంభారి భిదుర సంరంభంబు" వరకు

4. తరిగొండ వెంగమాంబ - ఎఱుకత

   శ్రీ వేంకటాచల మాహాత్మ్యం - ఐదవ ఆశ్వాసం (4-51)

   " వకుళను నేనా వివాహ ప్రయత్నంబు" నుండి " అనియిట్లు" వరకు

### ఆధునిక కవిత్వం

5. గరిమెళ్ళ సత్యనారాయణ - మాకొద్దీ తెల్లదొరతనము
6. శ్రీ శ్రీ - మహాప్రస్థానం
7. జాషువ - ముసాఫరులు

8. పుట్టపర్తి నారాయణాచార్యులు- మేఘదూతము

**కథానికలు**

9. పాలగుమ్మి పద్మరాజు - గాలివాన

10. కొలకలూరి ఇనాక్ - ఆకలి

11. కేతువిశ్వనాథ రెడ్డి - నమ్మకున్ననేల

12. పొట్లపల్లిరామారావు - జైలు

**వ్యాకరణం**

1. సంధులు - సవర్ణదీర్ఘ, గుణ, యణాదేశ, వృద్ధి, త్రిక, గ.స.డ.దవాదేశ, రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత, అత్వసంధి మొదలైనవి.

2. సమాసాలు - తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి మొదలైనవి.

**ఉపవాచకము । నవల ।**

1. వట్టికోట ఆళ్వారు స్వామి - ప్రజల మనిషి

ప్రచురణ - వట్టికోట యశోదమ్మ, శివాజినగర్ , సికింద్రాబాద్.

---------

## బి.ఏ. మొదటి సంవత్సరం పాఠ్యప్రణాళిక

### మొదటి పేపర్ - Modern Language స్పెషల్ (తెలుగు)

### 2008-2009 నుండి అమలులోకి వస్తుంది.

### పేపర్ - 1

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీనాథుడు | - | కిరాతార్జునీయము - హరవిలాసము - సప్తమాశ్వాసము (68-91) |
| | | | గాండీవ ప్రముక్త............ దొడగె జంద్రార్థమౌళి |
| 2. | పింగళి సూరన | - | నారదగానమాత్సర్యం |
| | | | కళాపూర్ణోదయం - రెండవ ఆశ్వాసం ( 68 -101) |
| | | | "వైకుంఠంబున" నుండి "అనియంతర్ధానము" వరకు |
| 3. | వేమన, | - | వేమన పారిస్ ప్రతి నుండి 25 పద్యాలు ఎంపికచేసినవి. |
| | ఏనుగు లక్ష్మణకవి | - | (అను) నీతిశతకం ( భర్తృహరి అనువాదం) 25 పద్యాలు ఎంపికచేసినవి. |
| 4. | గడియారం వేంకటశేషశాస్త్రి | - | శివాజీపట్టాభిషేకం |
| | | | శివభారతము ఎంపికచేసినభాగం. |
| 5. | రాయప్రోలు | - | కోయిల |
| 6. | సి.నారాయణరెడ్డి | - | తెలుగు గజళ్ళు ఎంపికచేసినవి. |
| 7. | పొట్లూరి నారాయణదాసు | - | స్వప్నవాసవదత్త ( భాసకృతికి ఆంధ్రీకరణ) |

# మాదిరి ప్రశ్నపత్రం
# బి.ఏ., బి.కాం., బి.యస్‌సి. డిగ్రీ మొదటి సంవత్సరం
# జనరల్ తెలుగు
# పేపర్ - 1

**సమయం - 3 గంటలు** **మార్కులు 100**

1. క్రింది వానిలో **ఒకపద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యములు వ్రాయుము. 8 మార్కులు.

గంగ నిజాంగదీప్తు లెసఁ గం జనుదెంచి లతాంగి సంతతో
త్తుంగపయోధరద్వితయ తోయరుహాయతచారునేత్ర ది
వ్యాంగన యై ప్రతీపవసుధాధిపుశాలవిశాలదక్షిణో
త్సంగమునందు మన్మథవశంబున నుండెఁ గరంబు లీలతోన్

**లేదా**

కాంచెన్ భూవిభుఁ డొక్కనాఁడు కనకాఖర్వ ప్రభా మంజులా
స్యాంచన్మేచకరత్న విభ్రమ సనాథానూన దృగ్గోచులన్
మించుంబ్రాయపు లేటిపిండు తనుఁ గూర్మిం జుట్టి రాఁ దద్వనో
దంచద్భూమిఁ జరించు నొక్కహరిణోత్తంసంబు నింపారఁగాన్

2. క్రిందివానిలో ‘ అ ’ భాగం నుండి రెండింటికి, ‘ ఆ ’ భాగం నుండి రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయుము. 12 మార్కులు

**‘ అ ’ భాగం**

1. నన్ను నిట్లని పలుకంగ నీకగునె.
2. నీవలన నేను బ్రదికితి.
3. మేలఁతకుఁ బతికిన్ వలపు సమంబగుట జన్మవాసన.
4. అందుఁగలిగినట్టి వింతదాఁ పక యిఁకఁజెప్పు

**‘ ఆ ’ భాగం**

1. వాడి దారుణత్వమెట్లు తరిమినైతివొదేవ.
2. అతఁడు సామాన్యుడా ! ఆంధ్ర జాతికి పొగరు.
3. ఎముకలు క్రుళ్ళిన, వయస్సు మళ్ళిన సోమరులారాచావండి.

4. బుఱ్ఱులన్నియు నొకమారు వెఱ్ఱివగును.

3. (అ) మార్జాలము ఉపాయముతో ఆపదనుండి బయటపడిన విధానమును తెల్పుము. 10 మార్కులు

**లేదా**

ఎలుకత ప్రసంగ సారాంశమును తెల్పుము

(ఆ) " గంగాశంతనులకథ'' ఆధారంగా గంగాదేవి యొక్క వ్యక్తిత్వమును వివరింపుము. 10 మార్కులు

**లేదా**

స్వరోచికి వైరాగ్యము కల్గినతీరును వివరింపుము.

4. ' మాకొద్దీ తెల్లదొరతనము''లో కానవచ్చు గరిమెళ్ళ వారి దేశభక్తిని వర్ణింపుము. 10 మార్కులు

**లేదా**

జీవితసార్థక్యానికి జాషువా " ముసాఫరులు'' లో చేసిన హితబోధను తెలుపుము.

5. ఈ క్రిందివానిలో **రెండింటికి** సమాధానములు వ్రాయుము. 2 X 10= 20 మార్కులు

1. కంఠీరవం సమాజసేవ

2. రామభూపాల్‌రావు దౌష్ట్యములు.

3. " ప్రజలమనిషి'' కాలంనాటి మత రాజకీయ పరిస్థితులు.

4. హైదరలీ పాత్రచిత్రణ.

6. ఈ క్రిందివానిలో ఒకదాని**కి** సమాధానము వ్రాయుము 10 మార్కులు

1. ' అకలి ' కథలో చిన్ని జీవితమును విశ్లేషింపుము.

2. ' గాలివాన' కథలో రావుగారిలో వచ్చిన మార్పును తెల్పుము.

3. "నమ్ముకున్న నేల'' లో విశ్వనాథరెడ్డి పాఠకులకిచ్చిన సందేశాన్ని వివరింపుము.

7. (అ) క్రిందివానిలో **నాలిగింటికి** వ్యాకరణ కార్యములు వివరింపుము. 8 మార్కులు

| | |
|---|---|
| 1. వైభవోన్నతి | 5. సిగ్గువడి |
| 2. అరవిందాక్షులు | 6. మాయమ్మ |
| 3. అప్పొలతి | 7. పేదరాలు |
| 4. సంకుటుంగరములు | 8. మహీశుడు. |

(ఆ) క్రిందివానిలో **నాలిగింటికి** విగ్రహవాక్యమువ్రాసి, సమాసనామములు వ్రాయుము. 8 మార్కులు

| | |
|---|---|
| 1. బలవద్రిపులు | 5. నూతేడులు |
| 2. కమలలోచన | 6. దక్షప్రజాపతి |

3. మనోవ్యథ

4. అపకీర్తి

7. భయమర్దితము

8. గంగాశంతనులు

8. క్రిందివానిలో **నాలుగు పదములకు** దోషములు సరిదిద్ది సాధురూపములను వ్రాయుము

4 మార్కులు

1. రాయభారము
2. ధ్రుతరాష్ట్రుడు
3. సంధర్బము
4. భాద
5. బేధము
6. ఎలక
7. కధ
8. అదృష్టము

------

# మాదిరి ప్రశ్నపత్రం
## బి.ఏ. డిగ్రీ మొదటి సంవత్సరం
## మొదటి పేపర్ - మోడరన్ లాంగ్వేజ్ ( స్పెషల్ తెలుగు)
## పేపర్ - 1

**సమయం - 3 గంటలు** **మార్కులు 100**

## మొదటి భాగం

**పద్యభాగం** **70 మార్కులు**

1. (అ) క్రింది వానిలో **ఒకపద్యానికి** సమగ్రవ్యాఖ్య వ్రాయండి. 8 మార్కులు.

గాండీవప్రవిముక్త నిష్ఠురమహాకాండప్రకాండంబులన్
ఖండించెన్ బ్రతిబాణఘట్టనమునం గంధర్వవిద్వేషి యా
తం డాశ్చర్యము నొంది బాపురె పుళిందశ్రేష్ఠ ! యంచు న్భుజా
దండాహంకృతి వెండియుం బఱపె శాతక్రూరనారాచముల్.

**లేదా**

"వై కుంఠంబున నొక్కనాఁ డతులితైశ్వర్యుండు విష్ణుండు నా
ళీకప్రోద్భవ ముఖ్యదేవగణముల్ సేవింప, యోగీశ్వరా
నీకంబుల్ నిగమాంతసూక్తులను వర్ణింపంగ, నొడ్డోలగం
బై కూర్చుండె మహాసభన్, సదవనవ్యాపారపారీణుఁడై

(ఆ) క్రింది వానిలో **ఒకపద్యానికి** భావసౌందర్యం వ్రాయండి. 4 మార్కులు

విదలింపనుఱుకు సింగపుఁ
గొదమయు మదమలిన గండకుంజరములపై
నిది బలశాలికి నైజము
గద తేజోనిధికి వయసుకారణమగునే

**లేదా**

మాటల మాటలు వచ్చును
మాటలుగొనియాడ యాడ మణిమంత్రములౌ
మాటలపొందిక దెలిసిన
మాటలనే ముక్తిగలదు మహిలో వేమా

2. క్రిందివానిలో ప్రతిభాగమునుండి రెండేసి చొప్పున నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి.

16 మార్కులు

**' అ ' భాగం**

1. తాడి దన్నెడు వానిం దలదన్నువాడుగలడు.

2.భాషలింతె వేరు పరతత్త్వమొక్కటే.

3.ఊప్పులసందుల నిప్పులుమిసె.

4.జగతినుపకర్తలకు నిది సహజగుణము.

**' ఆ ' భాగం**

1. ఏఱుంగముగా ! భవదీయ బోధలన్

2. అతండెసూ జగజ్జాలనియంత

3. ఇటు పెద్దలధర్మము పెద్దసేయుమీ.

4. పొడియిసుకే అని అనుకోకు అది జడివానను పిలేస్తుంది.

3. నారదుని గాన మాత్సర్య వృత్తాంతమును తెల్పుము 12 మార్కులు

**లేదా**

ధైర్య పరోపకారపద్ధతులను వివరింపుము.

4. రాయప్రోలు వారి ' కోయిల ' సారాంశమును తెల్పుము 12 మార్కులు

**లేదా**

శివాజీకి గురూపదేశమును తెల్పుము.

5. **నాల్గింటికి** లఘువ్యాసాలు వ్రాయుము. 20 మార్కులు

1. వేమన తాత్త్వికత.

2. గాండీవం తగిలిన గంగాధరుని రూపం.

3. దాహాన్ని గురించి సినారె భావనలు.

4. " ఏంచేయను " అని సినారె పడినతపన

5. తుంబురుని నిరాడంబరత.

6. శివాజీ గురుభక్తి.

## రెండవ భాగం

**నాటకం** **30 మార్కులు**

6. ‘ స్వప్నవాసవదత్త ’ నాటక నామసార్థక్యమును నిరూపింపుము 12 మార్కులు

**లేదా**

పద్మావతి పాత్ర చిత్రణమును తెలుపుము.

7. క్రిందివానిలో **రెండింటికి** సందర్భ సహితవ్యాఖ్యలు వ్రాయము. 8 మార్కులు

1. పరపురుష సంకీర్తన శ్రవణమయుక్తము.

2. పరిఖేదమునకు తగిన ప్రతిఫలములభించినది.

3. ఆశ్రమపదము సర్వజన సాధారణముగదా.

4. కలిమి చక్రనేమి పగిది దిరుగుచుండు నిలువకుండ.

8. క్రిందివానిలో **రెండింటికి** లఘువ్యాసములు వ్రాయుము. 10 మార్కులు

1. స్థాపన

2. ప్రవేశకము

3. యౌగంధరాయణుడు

4. వసంతకుడు.

------